జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నిజామాబాద్
గురువారం 16 మే 2024 పేజీలు 8



## వచ్చే 3 రోజులు వానలు
# కురిసే అవకాశం

### పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్.!

**హైదరాబాద్,మే15:** తెలంగాణలో వాతావరణం క్రమేపీ చల్లబడుతోంది. ఎండల తీవ్రత తగ్గింది. కొన్ని ప్రాంతాల్లో 47 డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రతలు.. ప్రస్తుతం 40 డిగ్రీలకు పడిపోయింది. దీనికి కారణంగా ఉపరితల ఆవర్తనమే అని అంటున్నారు వాతావరణ శాఖ అధికారులు. మహారాష్ట్రలోని పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో అవర్తనం ఏర్పడిందని.. దీని కారణంగా రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయన్నారు. బుధవారం.. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## ఓట్ల పండుగ..
# ఆదాయం దండిగా!

**నిజామాబాద్, అర్బన్, మే 15 :** లోక్‌సభ ఎన్నికల్లో ఓటేసేందుకు ఓటర్లు తమ స్వస్థలాలకు పయనం కావడంతో ఆర్టీసీకి భారీగా ఆదాయం సమకూరింది. మెదక్ రీజియన్ పరిధిలోని ఎనిమిది డిపోల నుంచి ఎన్నికల నిమిత్తం 323 బస్సు సర్వీసులు అదనంగా నడిపారు. మరో 17 బస్సులను ఏపీకి తిప్పారు. సుమారు 10,36,200 మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేశారు. దీంతో మెదక్ రీజియన్‌కు రూ.4.30 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ నెల 11వ తేదీ నుంచి 14 వరకు అదనంగా లక్షా 13 వేల కిలోమీటర్లను తిప్పినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. మెదక్ రీజియన్‌లోని సిద్దిపేట డిపోకు ఈ సారి ఎక్కువ ఆదాయం సమకూరగా, ఆ తర్వాత మెదక్ డిపోకు వచ్చింది.



### కరెంట్ షాక్ తో
## రైతు మృతి

**మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 15**



మాక్లూర్ మండలంలోని కల్లేడ గ్రామంలో విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన సంఘటన బుదవారం జరిగింది.పోలీసుల కథనం ప్రకారం కల్లేడ గ్రామానికి చెందిన ఉమ్మడి చిన్న గంగారాం(47) మంగళవారం రాత్రి కురిసిన గాలి వానకు నేలకొరిగిన మోటార్ డబ్బా, తెగిన వైర్లను బుదవారం సాయంత్రం సరి చేస్తుండగా విద్యుత్ వైర్లు తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు.మృతునికి ఇద్దరు కూతుర్లు,ఒక్క కుమారుడు ఉన్నారు.మృతుని బార్య చిన్న నర్సుబాయి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నర్సయ్య తెలిపారు.

## మండుతున్న పచ్చిమిర్చి ధరలు..
# కిలో రూ.120



**నిజామాబాద్** మే 15: పచ్చిమిర్చి ధరలు మండు తున్నాయి. వారం క్రితం వరకు కిలో రూ.50-రూ.60 పలికిన ధర ఇటీవల భారీగా పెరిగింది. బహిరంగ మార్కె ట్‌లో ప్రస్తుతం కిలో రూ.120 వరకు పలుకుతోంది. సూపర్‌మార్కెట్లు, ఆన్‌లైన్ యాప్స్‌లో ఈ ధరలు మరింత అధికంగా ఉన్నాయి. రైతు బజారులో కిలో రూ.110కు విక్రయించారు. వేసవి ప్రభావంతో పచ్చిమిర్చి సాగు తగ్గడమే ధర పెరుగుదలకు కారణం.

# Rmpశంకర్ దాదా

**నిజామాబాద్ అర్బన్ ప్రజాజ్యోతి మే 15** ధర్పల్లి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆర్ఎం పీ , పీఎంపీ డాక్టర్ల వైద్యం ముఖ్యంగా అబార్షన్ కేసులో ఏ హర్హత లేకున్న చేస్తున్నారు ఇది మహిళ ల బలహీనతలు ఆధారం చేసుకుని తమకు ఇష్టమైన రీతిలో ఫీజులు వసూలు చేస్తున్నారు ఇలాంటివే కాకుండా నకిలీ గర్భనిరోధక మాత్రలు 1500 నుంచి 2000 వరకు టాబ్లెట్ ఉంటుందని తెలిసింది ఈ టాబ్లెట్ వేసుకుంటే గర్భం పోతుంది అని జోరుగా విక్రయాలు సాగుతున్నాయి ఈ టాబ్లెట్ వేసుకున్న 15 రోజులు అవస్థలు తప్పవని ఒక్కో దశలో ప్రాణం కూడా పోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలిసింది ఇలాంటి వారి పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి కానీ ఆయన ఆర్ఎంపీ డాక్టర్లతో మెడికల్ అధికారి అందర్నీ ఒకచోట మీటింగ్ ఏర్పాటు చేసి ముఖ్యంగా తమకు కావలసిన అంత అమౌంట్ తీసుకొని అంతా బాగుందని నిజామాబాద్ వారికి నివేదిక ఇస్తున్నట్లు సమాచారం ఇలాంటి అధికారులను పట్టుకొని ప్రజల ఆరోగ్యం తో చలగాటం ఆడుతున్న వారిని జైలుకు పంపాలని కోరుకుంటున్నారు ఒక ఆర్ఎంపీ డాక్టర్ జ్వరం వస్తే అతను ఇచ్చిన రెండు ఇంజక్షన్ల తో మాత్రమే జ్వరం తగ్గింద అని పబ్లిసిటీ చేయించుకుని పేదవారి దగ్గర నుంచి 2000 నుంచి 5000 వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం ఇలాంటి వారిని పట్టుకుని అరెస్టు చేయాలి ఆర్.ఎం.పి పిఎంపి లకు వైద్యం చేసే హక్కు లేదు ఇంకా కొందరు పల్లెటూరులో ఉండే ఆర్ఎంపీ డాక్టర్లు నిజామాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి సిఫార్సు చేస్తూ ఆ ప్రైవేట్ డాక్టర్లు పేషంట్లను నిజామాబాదు కు పంపిస్తే అక్కడ అయినా ఖర్చులు సగం ఆర్ఎంపీ డాక్టర్ కె పంపిస్తున్నారు కొందరు ఆర్ఎంపీలు అయితే ప్రభుత్వ ఆస్పత్రి నుంచి ట్యాబ్లెట్లు, టానిక్ లు తీసుకొచ్చి అమ్ముతున్నట్లు సమాచారం

# కవి జన్మిస్తే ఆకాశంలో చుక్కలు వెలుస్తాయి : డాక్టర్ అశోక్

**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి మే 15:**
మే 15:- సృష్టిలో ఒక కవి జన్మిస్తే ఆకాశంలో చుక్కలు వెలుస్తాయని, ప్రముఖ గొప్ప నాయకులు మరణిస్తే ఆకాశంలోని చుక్కలు రాలుతాయని అలాగే సృష్టి లోకవులు రచయితలు ఉన్నంతకాలం కవులు కళాకారులు రచించిన చరిత్రలే భావితరాలకు గుర్తుండిపోయే విధంగా నిలిచిపోతాయని "పుట్టడం గొప్ప కాదు - సమాజానికి ఏం చేశవనేదే గొప్ప" అని డాక్టర్ అశోక్ అన్నారు.నా గురువు రచించిన అల్ల కొండ (బాల్కొండ) చరిత్ర గొప్పదనీ డా,అశోక్ అన్నారు.బుదవారం ఆయన ఛాంబర్ లో "అల్ల కొండ ఊరు ఉద్భవం - ఐదు ఆలయాలకు ప్రసిద్ధి" అనే గ్రంథాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డా,అశోక్ మాట్లాడుతూ తాను 1985 లో ఉమ్మడి జిల్లా కామారెడ్డి సమీపంలోని ఉప్పల్ వాయి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యాదించానని ఆ రోజుల్లో మా గురువు బి.ఆర్.నర్సింగ్ రావు,వ్యాయామ ఉపాద్యాయులుగా అంటూ చరిత్ర పాఠాలు చెప్పే వారని గుర్తు చేశారు.బాల్కొండ కు చెందిన మా గురువు బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు రచించిన "అల్ల కొండ ఊరు ఉద్భవం - ఐదు ఆలయాలకు ప్రసిద్ధి" అనే పుస్తకం నేటి బాల బాలికలకు యువతి యువకులకు మరియు మానవ జీవన విజ్ఞాన వికాసానికి పూర్వ చరిత్రలు అవసరమని,పూర్వ చరిత్రను పుస్తక రూపంలో బాల్కొండ లో పుట్టి పెరిగి ఉన్నత ఉద్యోగం చేసిన మా గురువు"ఊరికి ఉపకారం" కోసం బాల్కొండ పై పుస్తకాన్ని బావి తరాలకు గుర్తుండి పోయే విధంగా రచించి నందుకు గురువు లైన నర్సింగ్ రావును డా ,అశోక్ అభినందించారు.ఎంతో చరిత్ర గల ఖిల్లా పూర్వ చరిత్రను కాపాడు లేక పోవడం విచారకరమని ఆయన అవేదన వ్యక్తం చేస్తూనే చరిత్ర కలిగిన అల్లకొండ ఖిల్లా రక్షణ తో పాటు పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్ద డానికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అన్ని చర్యలూ తీసుకోవాలని ఈ సందర్భంగా డా ,అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత సీనియర్ జర్నలిస్ట్ బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు మాట్లాడుతూ 1059 లో అల్లయ్య, కొండయ్య ల మల్ల యోధులచే నిర్మితమైన ఆల్లకొ%శీ%డ ఖిల్లా యొక్క భూ విస్తీర్ణం గురించి తెలంగాణ రాష్ట్ర పురావస్తు శాఖ వారి ఇచ్చిన లేఖ ప్రకారం ఖిల్లా అంతర్గత భూములు 39 ఏకరాల 17 గుంటలు ఉండాలి,ప్రస్తుతం ఖిల్లా భూముల తో పాటు పూర్వం ఖిల్లా చుట్టూ ఉండే కందకం(నాల) కందకాలు మొత్తం మట్టితో పూడ్చి వేసి భవంతులు నిర్మించారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పూర్వం అల్ల కొండ పట్టణం దేశంలోనే "రెండో రాజధానిగా" పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని ఈ విషయం 1780- 1836 కాలంలో మద్రాసు సుప్రీంకోర్టు ప్లీడరు అయినటువంటి ఏనుగుల వీరస్వామి "కాశీయాత్ర " లో పర్యటన చేస్తూ హైదరాబాద్ పట్టణం నుండి బిక్కవోలు,రతాల రామారెడ్డి, నుండి డిచ్పల్లి, ఆరమూరు నుండి అల్లకొండ వరకు పాద యాత్ర గా 1830 లో జూన్ 26 నుండి 29 వరకు ఆల్లకొ%శీ%డ లోనే ఉన్నారని ఈ అల్లకొండ గోప్ప తనాన్ని ఆయన వ్రాసిన డైరీ లో అల్ల కొండ ప్రాంత గొప్ప తనాన్ని ఆరోజుల్లో వ్యవసాయ సంప్రదాయాలు, వ్యవసాయ సంపద ఎగుమతుల గురించి ఆ పుస్తకంలో వివరించారని నర్సింగ్ రావు తెలియజేశారు.నాటి అల్లకొండ ఖిల్లా గొప్ప తనం గురించి రచించిన గ్రంథమే "అల్ల కొండ ఊరు ఉద్భవ%శీ% - ఐదు ఆలయాలకు ప్రసిద్ధి"ఈ పుస్తకంలో సైద నాభి ఘోరీ,దాని ముందు గల కందకం , ఆను కొనే ఖిల్లా ఎత్తైన గోడల నిర్మాణాలు,భూ కబ్జా దారులచే కుల్చ బడిన ఖిల్లా మొదటి బేస్ దూదేకుల కమాన్ (హై స్కూల్ వద్ద) పోచమ్మ గల్లి లోని నిర్మర్, మరియు సైద నాభి ఘోరీ వద్ద గల జలాల్ పుర్ బేస్ (కమాన్లు), అల్లయ్య కొండయ్య లు నిర్మింప జేసిన పెద్ద చెరువుతో పాటు మరికొన్ని చిన్న చెరువులు అని,ఖిల్లా లో అత్త కోడళ్ళ బావి, ఖిల్లా మధ్యలో ఉన్న పెద్ద రాళ్ళు కింద రాజ మహల్ మందిరాల విషయాలు,ఖిల్లా కొండ మధ్యలో సైద నాభి పూజించిన శివలింగం కొండ పైకి వెళ్లే మార్గం(నేడు శిథిల వస్తా లో ఉంది),ఖిల్లా నుండి బోధన్, నిర్మల్,ఆర్మూర్ కు వెల్లే సొరంగ మార్గాలు,పూర్వం రాజుల కాలంనాటి క్షత్రీయుల భవంతులు (లోపల మరియు ఖిల్లా ప్రధాన ద్వారం వద్ద ఉన్న శిథిల వస్తా లో పడి ఉన్న గోడలు)ఈ సందర్భంగా వివరించారు.అల్లకొండ ఖిల్లా లో నిర్మితం అయిన కట్టడాల గురించి పట్టించుకోని పాలకుల వల్ల ఖిల్లా నేడు ముందు తరాలకు కనపడ కుండా పోతుందని నర్సింగ్ రావు అవేదన వ్యక్తం చేశారు.ఇది ఇలా ఉండగా తాను రచించిన పుస్తకంలో అత్యంత ప్రాముఖ్యత చెందిన ఐదు ఆలయాల చరిత్రలో భాగంగా "దండ కారణ్యం" గల ఈ ప్రాంత కొద్ది దూరంలో గల గొదావరి నది ప్రక్కన గల కుస్తాపురం ఊరు ఒడ్డున శ్రీ సీతా రాముల వారిచే ప్రతిష్టించిన గోదావరి నది ఇసుకతో ప్రతిష్టించిన శివలింగ, 522 సంత్సరకాలంగా పూర్వపు శ్రీ నిమిషంభ దేవి ఆలయం, స్వయంభూ లింగ మైయ్యా, పడాల శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయం,వీసాలు ఇచ్చే వీరా%శీ%జ నేయ ఆలయాల చరిత్ర తో పాటు ఛాయా చిత్రాలతో పాటు పుస్తక విశేషాలను సభికులకు నర్సింగ్ రావు వివరించారు.ఈ కార్యక్ర మంలో ఎల్. కే.ఆసుపత్రికి చెందిన డి. సుధాకర్, కే.కీర్తి , ఏం వినయ్, జీ.స్రవంతి,ఎం.నిఖిత్,టీ.స్రవంతి,ఎం.సోనీ, హనుమాండ్లు, ఉదయ్ కుమార్,తో పాటు అల్ల కొండ ఖిల్లా పరిరక్షణ సమితి ఉపాధ్యక్షులు చింటూ(సాయి కృష్ణ) బి.నరేష్ కుమార్, సయ్యద్ రొయాజ్ ఉద్దీన్,సహాయ కార్యదర్శి సంతోష్ కుమార్,నవీన్, రాకేశ్,తదితరులు పాల్గొన్నారు.మండల అధికారులకు విజ్ఞప్తి గత బి.ఆర్.ఏస్ ప్రభుత్వం అల్లకొండ ఖిల్లా అభివృద్ధికి ఏ మాత్రం శ్రద్ద తీసుకోలేదని, బాల్కొండ "అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి అధ్యక్షులు బి.ఆర్ నర్సింగ్ రావు పురాతన ఖిల్లా గురించి వివరిస్తూ ఖిల్లా పున:నిర్మా ణానికి బాల్కొండ మండల అభివృద్ధి అధికారి,స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉపాధి హామీ పథకం కింద కూలీలతో ఖిల్లా లో పెరుక పోయిన పిచ్చి మొక్కల తొలగింపు తో పాటు పూర్వం నిర్మించిన అత్త కోడళ్ళ భవి చుట్టూ చెత్త చెట్లు తొలగించ డానికి ఏర్పాట్లు చేయాలని వారు అధికారుల్ని కోరారు.

## మస్కట్ లో గుండె పోటుతో యువకుడి మృతి

### స్వ గ్రామంలో అంత్యక్రియలు పూర్తి

మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 15



మాక్లూర్ మండలం కింది తండాకు చెందిన బట్టు రాము(44) బ్రతుకు దెరువు కోసం మస్కట్ వెళ్లగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో గుండె పోటు ఈ నెల 07 వ,తేదీన రావడంతో చనిపోయారు.బుధవారం స్వగ్రామంలో అంత్యక్రియలు పూర్తి కావడం జరిగింది.మృతునికి భార్య,పిల్లలు ఉన్నారు.

## ఇఫ్కో జాతీయ డైరెక్టర్ గా నియమితులైనటువంటి మార గంగారెడ్డికి ఘనంగా సన్మానించిన ఎన్డీసీసీబీ

**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి మే15:**



జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో ఈరోజు జరిగిన పాలక వర్గ సమావేశంలో మన బ్యాంకు డైరెక్టర్ గా మరియు రాష్ట్ర మార్క్ ఫేడ్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీ మార గంగారెడ్డి ప్రస్తుతం ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఎరువుల కంపెనీ అయినా ఇఫ్కో (ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కోపరేటివ్ లిమిటెడ్) కు జాతీయ డైరెక్టర్ పదవి దక్కడంపై బ్యాంకు చైర్మన్ శ్రీ కుంట రమేష్ రెడ్డి గారు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు మరియు ముఖ్య కార్య నిర్వహణ అధికారి , బ్యాంకు జనరల్ మేనేజర్లు పాల్గొనడం జరిగినది.

## దళితులపై వివక్షత చూపరాదు



**రుద్రూర్, మే 15 (ప్రజాజ్యోతి):**
దళితుల పై వివక్షత చూపరాదని రుద్రూర్ తహసీల్దార్ వెంకటేశ్వర్ పై దళిత సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రుద్రూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ కోసం వెళితే తహసీల్దార్ ఇతర ధ్రువపత్రాలు సమర్పిస్తేనే కుల ధ్రువీకరణ పత్రం ఇస్తానని చెప్పడంతో దళిత సంఘాల నాయకులు తహసీల్దార్ పై తీవ్రంగా మండిపడ్డారు. ఈ జీవో ఎక్కడా కూడా లేదని వారు పేర్కొన్నారు. దళితుల పై వివక్షత చూపకుండా దళితులకు న్యాయం చేయాలనీ వారు తెలిపారు. దళితులకు కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ కొరకు నోటరితో సంబంధం లేకుండా ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు సంజీవ్, నట్కరి సాయిలు, నవీన్, నడిపింటి నగేష్, కార్తిక్ , ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి, సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలి



### ఎంపీడీవో శ్రీనివాస్

**రెంజల్ ప్రజా జ్యోతి మే 15 :**
గ్రామాలలోని ప్రజలకు త్రాగునీటి సమస్య మరియు శానిటేషన్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం రెంజల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వేసవి కాలనీ దృష్టిలో పెట్టుకుని గ్రామాలలోని ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. అకాల వర్షాలు రావడంతో గ్రామాలలోని మురికి కాలులను శుభ్రంగా ఉంచాలని సానిటేషన్ సమస్య రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ట్రాక్టర్ యొక్క ఇఎంఐ లను చెల్లించేందుకై, టాక్సను పూర్తిస్థాయిలో వసూలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ గౌస్ ఉద్దీన్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అర్ధరాత్రి అకాల వర్షం... ఆనందంలో రైతులు

రెంజల్ ప్రజా జ్యోతి మే 15 : అర్ధరాత్రి ఉరుముల మెరుపులతో అకాల వర్షం రావడంతో, మండలంలోని రైతాంగం ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం మరియు బుధవారం తెల్లవారుజామున రెండు నుంచి మూడు గంటన్నర పాటు అకాల వర్షం ఉరుముల మెరుపులతో పడడం, పంట పొలాలలోని భూములు దుక్కులకు వచ్చే విధంగా వర్షం నేలను తడిపిందని, వర్షాలు ముందుగానే రావడంతో రైతులు పొలాలను దున్నుకునేందుకు సిద్ధం అవుతున్నారు. వాతావరణంలో మార్పులు భాగంగా ముందుగానే వర్షాలు వస్తే పంటలను కూడా వేసుకునేందుకు నారుమలను కూడా రైతులు సిద్ధం చేసుకుంటున్నారు.